www.prajasakti.com

ప్రజాశక్తి

సోమవారం 22 డిసెంబర్ 2025

5

చిత్తూరు

నేడు కలెక్టరేట్‌లో పిజిఆర్‌ఎస్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఈనెల 22వ తేదీన సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్‌ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో 22వ తేదీ సోమవారం ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజనల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్‌లో కూడా వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చునని, అలాగే నమోదైన అర్జీల గురించి వాటి స్థితి దానికి సంబంధించి ఇన్ఫర్మేషన్ ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు 1100కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

కుప్పంలో పిజిఆర్‌ఎస్ వాయిదా..

కుప్పం: కుప్పం నియోజకవర్గ ప్రజల సమస్యలు పరిష్కరించడం కోసం 22వ తేదీ సోమవారం నిర్వహించాల్సిన పిజిఆర్‌ఎస్ కార్యక్రమాన్ని వాయిదా వేసినట్లు కడా పీడీ వికాస్ మర్మత్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. కొన్ని అనివార్య కారణాలవల్ల ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని వాయిదా వేయడం జరిగిందని వచ్చే సోమవారం యథావిధిగా పిజిఆర్‌ఎస్‌ను నిర్వహించనున్నట్లు పీడీ తెలిపారు. కుప్పం నియోజకవర్గ ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

పొలాలపై ఏనుగుల దాడి

ఆందోళనలో అటవీప్రాంత రైతులు

పంట పొలాల్లో ఏనుగులు

ప్రజాశక్తి- రామకుప్పం: మండలంలోని ననియాల తాండా అటవీ సమీప ప్రాంత పంట పొలాలపై ఏనుగులు దాడులు చేశాయి. గత రెండు రోజులుగా ననియాల, ననియాల తాండా గ్రామసమీపంలోని పంటలపై చీకటి పడితే చాలు ఏనుగులు యథేచ్ఛగా సంచరిస్తూ రైతుల పండిస్తున్న పంటలకు అపారనష్టం కలిగిస్తున్నాయి. శనివారం రాత్రి బధ్యానాయక్, తావిరమ్మ, కృష్ణమూర్తిలకు చెందిన వరి, రాగి పంటలను తిని, తొక్కి నాశనం చేశాయి. శుక్రవారం రాత్రి పలువురు రైతులకు చెందిన అరటి, కొబ్బరి చెట్లను ధ్వంసం చేశాయి. కుప్పం మండలం కంగుందికి అనుకుని ఉన్న తమిళనాడు అటవీ ప్రాంతం నుంచి వచ్చిన మూడు ఏనుగుల గుంపు నుంచి ఓ ఏనుగు విడిపోయి ఒంటరి ఏనుగులా సంచరిస్తోంది. మిగిలిన జంట ఏనుగులు పచ్చారుమాకులపల్లి, రామాపురం తాండా, ననియాల, ఎస్.గొల్లపల్లి, పంద్యాల మడుగు తదితర ప్రాంతాల్లో సంచరిస్తున్నట్టు అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. ఏనుగుల సంచారం పెరగడంతో రైతులు, ప్రజలు చీకటి పడితే పొలాలు వద్దకు వెళ్లవద్దని సూచిస్తున్నారు. అటవీ ప్రాంతంలో కందకాలు, సోలార్ కంచె సక్రమంగా లేకపోవడంతో ఏనుగులు నిత్యం పంటలపైకి వస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు చొరవ చూపి ఏనుగుల దాడులను నివారించాలని రైతులు కోరుతున్నారు.

ఏనుగులు ధ్వంసం వరి పంట

మామిడి రైతులకు రూ.8లు ఇవ్వాలి

నేడు కలెక్టరేట్ ఎదుట రైతుల నిరసన

రూ.8లు ఇవ్వాలని మామిడి రైతులు, సంఘాల నాయకులు కలెక్టరేట్ ఎదుట నిరసన (ఫైల్ ఫోటో)

ప్రజాశక్తి- చిత్తూరు (యాదమరి)

మామిడి గుజ్జు ఫ్యాక్టరీ యజమానులు ప్రభుత్వం ప్రకటించిన ధరను తగ్గించడం, చెల్లింపులు ఆలస్యం చేయడంతో ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని మామిడి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు. మామిడి రైతులకు ప్రభుత్వం ప్రకటించిన గిట్టుబాటు మద్దతు ధర ఎనిమిది రూపాయలు చెల్లించాలని 22వ తేదీ సోమవారం ఉమ్మడి జిల్లా రైతులు చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపనున్నారు.

ఈ సంవత్సరం మామిడి పంట రైతులను నిలువునా ముంచేసింది. అధిక దిగుబడి రావడంతో అమ్మకాలకు కష్టాలను తెచ్చిపెట్టింది. దీంతో మామిడి ఫలానికి ప్రతిఫలం కరువైంది. ర్యాంపులు, గుజ్జు పరిశ్రమలకు మామిడి రైతులు ట్రాక్టర్లతో తోలిన కాయలను కాసుల చెల్లింపుపై ఫ్యాక్టరీలు ముఖం చాటేస్తున్నాయి. ప్రభుత్వం ప్రకటించిన గిట్టుబాటు ధర రూ.8లపై ఇటు ఫ్యాక్టరీ యజమాన్యం, అటు ప్రభుత్వ అధికారులు నోరు మెదపడం లేదు. మామిడి రైతులు గత ఐదు నెలలుగా తమకు రావల్సిన బకాయిల కోసం గుజ్జు ఫ్యాక్టరీల చుట్టూ ప్రదక్షిణలు చేస్తునే ఉన్నా ఫలితం శూన్యం. ఫ్యాక్టరీల్లో తోలిన మామిడికి డబ్బులు ఇవ్వకపోగా సమాధానం చెప్పే వారే కరువయ్యారు.

చిత్తూరు జిల్లాలో 31 ఫ్యాక్టరీలు 31929 మంది రైతులు నుంచి 367116. 528 మెట్రిక్ టన్నుల మామిడిని కొనుగోలు చేశాయి. అయితే ఆ రైతులకు చెల్లించాల్సిన డబ్బులు పంపిణీ చెల్లించడంలో గత ఐదు నెలలుగా ఆలస్యమవుతోంది. సంవత్సరమంతా పెట్టుబడులు పెట్టి కష్టపడిన ఫలితం దక్కలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేసిన అప్పులకు వడ్డీ కట్టలేక రైతులు తలలు పట్టుకుంటున్నారు. ఫ్యాక్టరీలు చేతుల్లో చిక్కుకున్నామని పూర్తిస్థాయిలో మామిడి రైతులకు బిల్లులు ఎప్పుడు చెల్లిస్తారని రైతులు ఎదురు చూస్తున్నారు. ఫ్యాక్టరీ యాజమాన్యం ఎనిమిది రూపాయలు గిట్టుబాటు ధర చెల్లించకపోవడంతో రైతులు ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధమయ్యారు.

టెక్నికల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ మసూద్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

ఐటిఐ పాలిటెక్నికల్‌లో చదువుతున్న టెక్నికల్ విద్యార్థుల సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని ఆదివారం ఎన్టీఆర్ పేటలోని ఏరియస్ పాలిటెక్నిక్ కాలేజీలో జరిగిన ఎస్ఎఫ్ఐ సమావేశంలో జిల్లా కన్వీనర్ మసూద్ డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు టెక్నికల్ విద్యార్థుల సమస్యలపై కేంద్రీకరణ పెట్టాలని డిమాండ్ చేశారు. టెక్నాలజీ రోజు రోజుకి అభివృద్ధి అవుతున్న క్రమంలో నూతన కోర్సులను శాస్త్రీయ పద్ధతిలో ప్రవేశపెట్టి విద్యార్థులకు నూతన టెక్నాలజీలో నైపుణ్యం కలిగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కోర్సులు పూర్తయిన తర్వాత ఉపాధి కల్పించే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి విద్యార్థులను చదివిస్తున్న భవిష్యత్తు వారికి కనపడడం లేదని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. ఎస్ఎఫ్ఐ నిరంతరం విద్యార్థుల సమస్యలపై చదువులు కొనసాగించడానికి వారి సమస్యలను పరిష్కారం చేసే విధంగా ప్రభుత్వాలపై ఒత్తిడి చేశాడని కృషి చేస్తున్నదని తెలిపారు. గతంలో టెక్నికల్ విద్యార్థులపై అనేక పోరాటం చేసిన చరిత్ర ఎస్ఎఫ్ఐకి ఉందన్నారు. ఇప్పుడు కూడా టెక్నికల్ విద్యార్థుల సమస్యలపై పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు.

నూతన కమిటీ ఎన్నిక

ఎస్ఎఫ్ఐ చేస్తున్న కృషిని విద్యార్థులు గ్రహించి తాము సైతం తమ సమస్యలు పరిష్కారం కోసం పోరాటం చేస్తామని నూతన కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. అధ్యక్ష కార్యదర్శులుగా దినేష్, మైత్రేసులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సాయి పాల్గొన్నారు.

నిండు జీవితానికి రెండు చుక్కలు

పల్స్ పోలియో 100 శాతం విజయవంతం: కలెక్టర్

చిత్తూరులో..

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: పల్స్ పోలియో కార్యక్రమం 100 శాతం విజయవంతం అయ్యిందని కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. ఆదివారం కలెక్టర్, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. చిత్తూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే, కలెక్టర్ ఐదేళ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో మేయర్ ఎస్.అముద, చుడా చైర్‌పర్సన్ కఠారి హేమలత, కమిషనర్ పి.నరసింహ ప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సుధారాణి, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్‌రెడ్డి, ఎంహెచ్వో డాక్టర్ లోకేష్, మొదలియార్ కార్పొరేషన్ ఛైర్మన్ త్యాగరాజన్ పాల్గొన్నారు.

గంగాధర నెల్లూరు: మండలంలోని తూగుండ్రం పంచాయతీ తూగుండ్రం గ్రామంలో పోలియో చుక్కలు టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు స్వామిదాస్, డాక్టర్ మౌనికతో కలిసి పిల్లలకు వేశారు. జిల్లా టిఎన్టియుసి అధికార ప్రతినిధి జీవరత్నం, గ్రామకమిటీ అధ్యక్షుడు నీరజాక్షులరెడ్డి, మాజీ పీహెచ్సీ చైర్మన్ నరసింహ నాయుడు, సర్పంచ్ శ్రీబాబు, బూత్ కన్వీనర్ శంకర్ పాల్గొన్నారు. అదేవిధంగా కలిజివేడు పంచాయతీలో సర్పంచ్ నీలావతి పోలియో చుక్కలు వేశారు.

పలమనేరు రూరల్ (గంగవరం): గంగవరం మండలం పత్తికొండ ఆరోగ్య కేంద్రం పరిధిలోని 18 పోలియో కేంద్రాలలో 86 మంది సిబ్బందితో 2215 పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్టు డాక్టర్ మల్లికార్జున్ రెడ్డి తెలియజేశారు. గంగవరం ఆరోగ్య కేంద్రం పరిధిలో 3,524 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు డాక్టర్ శ్రీనివాసులు తెలియజేశారు.

విజయపురం (నగరి): మండలంలోని ఇల్లత్తూరులో పల్స్ పోలియో కార్యక్రమం జరిగింది. ఆ కార్యక్రమంలో ఏఎన్ఎం జ్యోతి పిల్లలకు వేయించారు. ఐదేళ్ల పిల్లలకు పల్స్‌పోలియో చుక్కలు వేసే కార్యక్రమం నగరి మున్సిపల్, మండల పరిధిలో నిర్వహించారు. వార్డు, గ్రామ సచివాలయాల వద్ద వైద్య సిబ్బంది చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. మున్సిపల్ పరిధి చింతలపట్టెడలో మున్సిపల్ చైర్మన్ పీజీ.నీలమేఘం చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. మండలంలోని బుగ్గ అగ్రహారం సచివాలయం వద్ద సర్పంచ్ రవికుమార్ కార్యక్రమాన్ని ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.

పలమనేరు: పలమనేరు మున్సిపల్ కమిషనర్ ఎన్వీ.రమణారెడ్డి పర్యవేక్షణలో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. పోలియో రహిత సమాజానికి అందరూ కృషి చేయాలని కోరారు. పలమనేరులోని విద్యానగర్, లక్ష్మీ నగర్, ముత్తాచారి పాలెం, కాకాతోపు, బజారు వీధి, మదనపల్లి రోడ్డు, రాధా బంగ్లా సెంటర్లలో పల్స్ పోలియో కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సురేఖ, మెడికల్ సబ్ యూనిట్ ఆఫీసర్ జయశంకర్ పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: సర్పంచ్ ద్రాక్షాయిని ఆధ్వర్యంలో మండలంలోని గుంతూరు పంచాయతీలో పోలియో చుక్కలు పంపిణీ కార్యక్రమం తుంబకుప్పం ప్రాథమిక వైద్యాధికారి లోహిత్ చెంగల్‌రాయలు ప్రారంభించారు.



పలమనేరులో..

మండలంలోని 41పంచాయతీలలో పోలియో చుక్కలు కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్తులు భాష్యం వంశీ చౌదరి, వైద్య సిబ్బంది, అంగన్వాడీ పాల్గొన్నారు.

తవణంపల్లి: మండలంలో 6275 మందికి పోలియో చుక్కలు వేయడం జరిగిందని జెడ్పిటిసి భారతి మధుకుమార్ తెలిపారు. టిడిపి మండల అధ్యక్షుడు వెంకటచౌదరి, వైద్యాధికారులు డాక్టర్ టి.ప్రియాంక, డాక్టర్ కేశవ నారాయణ, డాక్టర్ మోహన్ వేలు, సిహెచ్ఓ జ్ఞానశేఖర్, పిహెచ్ఎన్. జీవకళ పాల్గొన్నార.

కార్వేటినగరం: ఆర్టీసీ బస్టాండులో డాక్టర్ హేమశ్రీ ఆధ్వర్యంలో ఎంపీపీ లతబాలాజీ పిల్లలకు పోలియో చుక్కలు వేసి పోలియో చుక్కల కేంద్రాన్ని ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ ధనంజయ వర్మ పాల్గొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కత్రిపల్లిలో వైద్యాధికారి డాక్టర్ భువనేశ్వరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైస్ ఎంపీపీ కార్తీక్‌రెడ్డి, టిడిపి ప్రెసిడెంట్ నరహరి రెడ్డి పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. మండలం మొత్తంలో సాయంత్రం ఆరు గంటల సమయానికి 96శాతం నమోదు పోలియో చుక్కలు వేసినట్లు డాక్టర్ భువనేశ్వరి తెలిపారు.

బైరెడ్డిపల్లి: మండలంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని జిల్లా లెప్రసీ, టీబీ అధికారి డాక్టర్ జి.వెంకట ప్రసాద్ తీర్థం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. డాక్టర్ అరుణ్ కుమార్ విజయచంద్ర, శాలిని, పద్మావతి బైరెడ్డిపల్లి తీర్థం పీహెచ్‌సీ పరిధిలోని పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. డివైహెచ్ఈఓ కాంతమ్మ, సీహెచ్ఓ జయంతి పాల్గొన్నారు.

రామకుప్పం: మండలంలో వాడవాడల పల్స్ పోలియో కార్యక్రమంలో కూటమి నేతలు, వైద్య సిబ్బంది చురుగ్గా పాల్గొన్నారు. రాష్ట్ర నేతలు మునస్వామి, నారాయణ చారి, టిడిపి మండల అధ్యక్ష,మాజీ అధ్యక్షులు వెంకటరమణ, ఆంజనేయరెడ్డి, కార్యదర్శి కామరాజు నాయక్, సీతాపతి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

కుప్పం: నిండు జీవితానికి రెండు చుక్కలు అన్న నినాదంతో ప్రతి బిడ్డకు పోలియో చుక్కలు వేయించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం పేర్కొన్నారు. కుప్పంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని టిడిపి శ్రేణులతో కలిసి మునిరత్నం ప్రారంభించారు. డాక్టర్ సురేష్ బాబు, కడ సభ్యుడు రాజ్‌కుమార్, హాస్పిటల్ వైస్‌చైర్మన్ భాగ్యలక్ష్మి, మాజీ ఏంసి ఛైర్మన్ సత్యేంద్ర శేఖర్, మున్సిపల్ అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, గంగమ్మ గుడి ఛైర్మన్ రవి చంద్రబాబు పాల్గొన్నారు.

జీడీ నెల్లూరులో..

రొంపిచర్ల: రెండు పోలియో చుక్కలతో పోలియో వ్యాధిని దూరం అవుతుందని జిల్లా పల్స్ పోలియో నోడల్ అధికారి డాక్టర్ గిరి అన్నారు. మండలంలో 3023 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో డాక్టర్లు దినేష్, కుమార్ నాయక్, వినయ్, సిహెచ్ఓ అమ్మని, మండల ఆరోగ్య విద్యాధికారి రాజేశ్వరి పాల్గొన్నారు.

ఐరాల: పిహెచ్‌సి హాస్పిటల్ పరిధిలో డాక్టర్ రెడ్డప్ప ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు.

చౌడేపల్లి: మండల వ్యాప్తంగా 4948 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు మండల వైద్యాధికారి మోనా తెలిపారు. 98శాతం పల్స్ పోలియో విజయవంతం అయ్యిందని మిగిలిన పిల్లలకు మూడు రోజులపాటు ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేస్తామని తెలిపారు.

పెద్దపంజాణి: సమాజంలో పోలియో రహిత నిర్మాణానికి మనందరం కృషి చేద్దామని డిఎం అండ్ హెచ్ఓ సుధారాణి సూచించారు. ఆదివారం పెద్దపంజాణి, రాయలపేట ప్రభుత్వ వైద్యశాల పరిధిలో ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. మండలంలో జరుగుతున్న పల్స్ పోలియో ను జిల్లా ఆరోగ్య అధికారి సుధారాణి పరిశీలించారు. పెద్దపంజాణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 4165 మంది చిన్నారులు ఉండగా 3823 మంది చిన్నారులకు పోలీసులకు వేసినట్లు ప్రాథమిక వైద్యాధికారి టి.మురళి తెలిపారు.

వి. కోటలో..

రాయితీపై ఎలక్ట్రికల్ సైకిల్స్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం రాయితీపై అందించనున్న ఎలక్ట్రిక్ సైకిళ్లను ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, కలెక్టర్ సుమిత్ కుమార్ పరిశీలించారు. చిత్తూరు నగరపాలక కార్యాలయ ఆవరణలో ఆదివారం ఉదయం ఈ–సైకిల్‌ను కలెక్టర్ నడిపారు. త్వరలోనే ఈ–సైకిళ్లను రాయితీపై అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మేయర్ ఎస్.అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, కమిషనర్ పి.నరసింహ ప్రసాద్, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం

ప్రజాశక్తి- పూతలపట్టు: మండలకేంద్రంలో ఆదివారం ఎమ్మెల్యే మురళీమోహన్ పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఉన్నత పాఠశాలల జడ్పీ నిధుల నుంచి రూ.35లక్షలతో భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం పంచాయతీ కాంప్లెక్స్ దుకాణాల సముదాయాలను ప్రారంభించారు. నూతన గ్రంథాలయ భవనం, సచివాలయం 2 భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి సరవేగంగా జరుగుతుందన్నారు. రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉన్నది కూటమి ప్రభుత్వం లేనని ఆయన అన్నారు. కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటరీ అధికార ప్రతినిధి గంగారపు గోపి, మండల కన్వీనర్ దొరబాబు, మాజీ కన్వీనర్ చంద్రమౌళి, గుంటూరు మురళి, ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కృష్ణా జలాలతో వీ కోటకు జలకళ

రాష్ట్ర నీటిపారుదల శాఖ డైరెక్టర్ గజేంద్ర

ప్రజాశక్తి- వి కోట: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవతో విజయవంతం చేసిన హంద్రీనీవా సృజన స్రవంతి ప్రాజెక్టు పూర్తి కావడంతో కృష్ణాజలాల రాకతో వీకోట మండలం జలకల సంతరించుకుందని రాష్ట్ర నీటిపారుదల శాఖ డైరెక్టర్ గజేంద్ర తెలిపారు. మండల పరిధిలోని ఘోనమాకులపల్లిలో ఆదివారం కృష్ణాజలాలకు జలహారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో మారుమూల ప్రాంతంగా భావించే కుప్పం ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ కనబరిచి హంద్రీనీవా కాలువ ద్వారా కృష్ణాజలాలను కుప్పానికి తరలించడం ద్వారా ఈప్రాంత ప్రజలతో పాటు కాలువ పరివాహక ప్రాంతాల లోని చెరువులను పూర్తిస్థాయిలో నింపడం ద్వారా నీటికష్టాలను శాశ్వతంగా పరిష్కరించారని వారు తెలిపారు. కృష్ణాజలాల రాకతో మండలంలో తాగునీటికి కష్టాలు తీరి శాశ్వత పరిష్కారం లభించిందని రాష్ట్ర వేర్హౌస్ కార్పొరేషన్ డైరెక్టర్ రంగనాథ్ తెలిపారు. అనుభవిజ్ఞుడు దూరదృష్టి కలిగిన నేత ముఖ్యమంత్రి కావడంతో రాష్ట్రమని రంగాల్లో ముందుకెళ్తోందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాంబాబు నాయుడు తెలిపారు. మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ఏఆర్.నాగరాజు, ప్రధాన కార్యదర్శి ఈశ్వర్‌గౌడ్, ధీరజ్, సోమశేఖర్, చౌడప్ప విశ్వనాథరెడ్డి పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్యం కోసం 'సఖీ సురక్ష'

- 30 ఏళ్ల పైబడిన డ్వాక్రా మహిళలకు ఉచిత స్క్రీనింగ్, స్కానింగ్ పరీక్షలు
- చిత్తూరు నగరపాలక సంస్థ కమిషనర్ నరసింహ ప్రసాద్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

సఖీ సురక్ష పథకం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వయం సహాయక సంఘాల్లోని 30 ఏళ్ల పైబడిన డ్వాక్రా మహిళలకు ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించడం జరుగుతోందని నగరపాలక సంస్థ కమిషనర్ నరసింహ ప్రసాద్ తెలిపారు. 30 సంవత్సరాల పైబడిన మహిళలకు 16 రకాల స్క్రీనింగ్, స్కానింగ్, రక్తపరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. బీపీ, థైరాయిడ్, షుగర్, కొలెస్ట్రాల్, గుండె జబ్బులు, రక్తహీనత, ఇతర దీర్ఘకాలిక వ్యాధులు, మహిళలకు సంబంధించిన కేన్సర్‌కు సంబంధించి స్క్రీనింగ్ పరీక్షలు ప్రత్యేక వైద్యనిపుణుల ద్వారా నిర్వహించడం జరుగుతుందన్నారు. వైద్యపరీక్షల అనంతరం గుర్తించిన హైరిస్క్ మహిళలకు ఆయుష్మాన్ భారత్ ద్వారా టెలికాన్ఫరెన్స్ వైద్యసేవలు, రూ.5లక్షల బీమా అందించే ఆరోగ్య కార్డులను అందించడం జరుగుతుందన్నారు. నెట్వర్క్ ఆసుపత్రుల ద్వారా వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

ప్రజాశక్తి: సఖీ సురక్ష వైద్య పరీక్షలు ఎందుకు నిర్వహిస్తున్నారు..?

కమిషనర్: నేడు అనేక మంది 30 సంవత్సరాలు పైబడిన మహిళలు రకరకాల ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. మహిళల అనారోగ్య పరిస్థితులపై సమగ్రంగా తెలుసుకొని వైద్యం అందించే దిశగా ప్రభుత్వం సఖీ సురక్ష పథకాన్ని తీసుకురావడం జరిగింది. ఈ మేరకు చిత్తూరు నగరంలోని 50 డివిజన్స్‌లోని 30 ఏండ్ల పైబడిన మహిళలందరూ ఉచితంగా వివిధ రకాల రక్తపరీక్షలు చేసుకోవడానికి సోమ, మంగళవారాల్లో నాగయ్య కళాక్షేత్రంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించడం జరుగుతోంది.

ప్రజాశక్తి: ఎన్ని రకాల వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నారు.

కమిషనర్: మహిళలకు స్కానింగ్, స్క్రీనింగ్‌తో పాటు రక్త పరీక్షలు, బీపి, థైరాయిడ్, షుగర్, కొలెస్ట్రాల్, గుండె సంబంధిత జబ్బులు, కేన్సర్ పరీక్షలు, రక్తహీనత, ఇతర దీర్ఘకాలిక వ్యాధులపై నిపుణులైన వైద్యుల ద్వారా పరీక్షలు నిర్వహించడం జరుగుతోంది. ఈ పరీక్షలు నిర్వహించిన మహిళలకు వారికి సంబంధించిన ఆరోగ్య వివరాలను నమోదు చేసి వారం వారం వారికున్న వ్యాధులను నయం చేసేందుకు వైద్యం, మందులు ఇవ్వడంతో పాటు ఏ మేరకు కోలుకున్నారనే విషయాన్ని ఎప్పటికప్పుడు గుర్తిస్తూ నివేదికలు అందించాల్సి ఉంటుంది.

ప్రజాశక్తి : దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఎలాంటి వైద్యం అందుతుంది..?

కమిషనర్: సఖీ సురక్ష వైద్య శిబిరాల్లో హైరిస్క్ వ్యాధులు, దీర్ఘకాలిక వ్యాధుల నివారణ కోసం ఆయుష్మాన్ భారత్ ద్వారా టెలీ వైద్యసేవలు, రూ.5లక్షల ఆరోగ్య బీమా కార్డులు అందించడం జరుగుతుంది. నెట్వర్క్ ఆసుపత్రుల ద్వారా వైద్యం అందించడం జరుగుతుంది. ఇందు కోసం వైద్యపరీక్షలకు హాజరయ్యే మహిళలు ఫోన్ నెంబర్ ఆధార్‌తో అనుసంధానం చేసుకున్న ఆధార్‌కార్డును తీసురావాల్సి ఉంటుంది.

ఇంటర్వ్యూ

ప్రజాశక్తి: నగరపాలక సంస్థలోని అర్బన్‌హెల్త్ సెంటర్లు ఎలా నడుస్తున్నాయి..?

కమిషనర్: చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలో సత్యనారాయణ పురం, చవటపల్లి, కాజూరు, మిట్టూరులోని అర్బన్‌హెల్త్ సెంటర్లరు నడస్తున్నాయి. ప్రస్తుతం అర్బన్ హెల్త్ సెంటర్లలో అవసరమైన మేరకు వైద్యసిబ్బంది అందుబాటులో ఉంటున్నారు. నగర పరిధిలోని అర్బన్ హెల్త్‌సెంటర్స్ వైద్యులు అందుబాటులో ఉంటూ వైద్యసేవలు అందిస్తున్నారు.

ప్రజాశక్తి: వీధి కుక్కల నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు..?

కమిషనర్: వీధికుక్కల నియంత్రణ కోసం నగరపాలక సంస్థ ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. వీధి కుక్కలను పట్టుకొని సంతానోత్పత్తి జరకుండా ఆపరేషన్లు చేయడం జరుగుతోంది.

ప్రజాశక్తి: పారిశుధ్య కార్యాక్రమాలు ఎలా జరుగుతున్నాయి..?

కమిషనర్: నగరంలో రోజూవారి చెత్తసేకరణ ద్వారా చిత్తూరు నగరాన్ని చెత్తలేని చిత్తూరుగా మారుస్తున్నాం. తడి, పొడి చెత్తను వేరువేరుగా సేకరించి సంపద తయారీ కేంద్రాలకు తరలించి ఎరువులు తయారు చేసే దిశగా కృషి జరుగుతోంది.

ఎస్ఐ నాయక్ బాధ్యతల స్వీకరణ

ఎస్ఐ బాధ్యత హెచ్ నాయక్

ప్రజాశక్తి-తవణంపల్లి: తవణంపల్లి ఎస్ఐగా డాక్టర్ హెచ్ నాయక్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో శాంతి భద్రతలను కాపాడటం తన ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు త్వరితగతిన న్యాయం చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఎలాంటి అసాంఘిక కార్య కలాపాలకు చోటు లేకుండా కఠినంగా విధులు నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలు దళారులను నమ్మవద్దని, ఏ సమస్య ఎదురైనా నేరుగా పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు. ప్రజల సహకారంతోనే సమర్థవంతమైన పోలీసింగ్ సాధ్యమవుతుందన్నారు.

భక్తులతో రద్దీగా మారిన బోయకొండ ఆలయం

బోయకొండపై పెరిగిన భక్తుల రద్దీ

- ఆన్‌లైను సేవలు ప్రారంభం

ప్రజాశక్తి-చౌడేపల్లి: బోయకొండ క్షేత్రంపై భక్తుల రద్దీ పెరిగింది. ఇకపై పలు రకాల టికెట్లు, ప్రసాదాలు ఆన్‌లైన్‌లో ఉంచుతున్నట్లు ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం తెలిపారు. ఆదివారం రాష్ట్రంతో పాటు కర్ణాటక, తమిళనాడు నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఉదయం అమ్మవారికి ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో విశేష అభిషేకం, అలంకరణ చేశారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు క్యూ లైన్లన్నీ భక్తులతో నిండిపోయాయి. క్యూలైన్ల వివిధ ప్రాంతాలలో ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం పర్యటించి వసతులు సమకూర్చారు. రద్దీని దృష్టిలో ఉంచుకొని ఇకపై ఆన్‌లైన్‌లో దర్శన టికెట్లు భక్తులు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఆలయ అధికారులు, అర్చక సిబ్బంది, భక్తులకు సేవలు అందించారు.

వీధి దీపాలు ఏర్పాటు చేస్తున్న దృశ్యం

వీధి దీపాలు ఏర్పాటు

ప్రజాశక్తి -బంగారు పాళ్యం: మండలంలోని పాలేరు పంచాయతీలో పాలేరు గ్రామం నుండి జాతీయ రహదారి నూతనంగా విద్యుత్ దీపాలను ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి అన్నారు. గత 40 సంవత్సరాలుగా జాతీయ రహదారి నుండి గ్రామానికి వెళ్లే అర్ధ కిలోమీటరుకు రాత్రుల్లో చీకటిగా ఉండడం వల్ల గ్రామస్తుల ఇబ్బందిని వుండని గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. స్పందించి విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విజయ కుమార్, మాజీ ఎంపీటీసీ లోకనాథ, గ్రామస్తులు లింగారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏపీఎస్ ఆర్టీసీ వైస్‌చైర్మన్ మునిరత్నం

సంక్షేమ పథకాలు వివరించాలి

ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం

ప్రజాశక్తి-రామకుప్పం: కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు తెలపాలని ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం పేర్కొన్నారు. స్థానిక సుబ్రమణ్య స్వామి ఆలయం వద్ద నేతలు, కార్యకర్తలతో ఆదివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిరుపేదలకు ఇళ్ల నిర్మాణాలకు చర్యలు తీసుకోవాలన్నారు. సబ్సిడీ ద్వారా అందిస్తున్న ఈ సైకిల్ రిజిస్ట్రేషన్ వేగవంతం చేయాలన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నేతలు మునస్వామి, నారాయణాచారి, టిడిపి మండల అధ్యక్ష, మాజీ అధ్యక్షులు వెంకటరమణ, ఆంజనేయ రెడ్డి, కార్యదర్శి కామరాజు నాయక్, రెస్కో వైస్ చైర్మన్ విశ్వనాథ్, సత్యేంద్ర శేఖర్, సీతాపతి, రామ్మూర్తి, శ్రీనివాసరెడ్డి, రఘు, అవినాష్ రెడ్డి, విజయ్ రెడ్డి, బాలు, భాస్కర్, ఆదిల్ పాల్గొన్నారు.

రాష్ట్ర పోటీలకు ఎంపికైన కుప్పం కేజీబీవీ విద్యార్థినులు

రాష్ట్ర పోటీలకు కేజీబీవీ విద్యార్థినులు

ప్రజాశక్తి-కుప్పం: కుప్పం మండలం పరమసముద్రం కేజీబీవీ పాఠశాల విద్యార్థినులు ఎస్ నివేదిత, ఆర్ రేవతి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. చిత్తూరులో నిర్వహించిన జిల్లా స్థాయి కెరీర్ ఎక్స్‌పో పోటీల్లో జిల్లాలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్న ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఒకేషనల్ ట్రైనర్ సాయికుమారి తెలిపారు. హోటల్ మేనేజ్మెంట్ రంగానికి సంబంధించిన మోడల్‌ను చిత్తూరులో ప్రదర్శించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.

తహశీల్దారు బాధ్యతల స్వీకరణ

బాధ్యతలు చేపట్టిన తహశీల్దారు

ప్రజాశక్తి-తవణంపల్లి: మండల తహశీల్దారుగా ఎస్ మాధవ రాజు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో గంగవరం మండల తహశీల్దారుగా విధులు నిర్వహించిన అనుభవంతో తవణంపల్లి మండలానికి బదిలీపై వచ్చినట్లు తెలిపారు. మండలంలో రెవెన్యూ సంబంధిత సమస్యలను గుర్తించి, రెవెన్యూ సిబ్బంది తో సమన్వయంగా చర్చించి వేగవంతంగా పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పారదర్శకంగా పని చేస్తామని, ఇందుకు రెవెన్యూ అధికారులు, సిబ్బంది పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా మండల రెవెన్యూ సిబ్బంది నూతన తహశీల్దారుకు శుభాకాంక్షలు తెలిపారు. తవణంపల్లి మండల అభివృద్ధికి సమిష్టి కృషి చేయాలని ఈ సందర్భంగా నిర్ణయించారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

200 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-కుప్పం: కుప్పం పట్టణం కొత్తపేట నాటారు స్ట్రీట్ అంగాల పరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పిఇఎస్ ఆసుపత్రి సౌజన్యం సహకారంతో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ ప్రతినిధులు తెలిపారు. జనరల్ మెడిసిన్, గైనకాలజీ, ఆర్థో, పీడియాట్రిక్స్, కార్డియాలజీకి సంబంధించి వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించామని తెలిపారు. పలువురిని మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రికి సిఫార్సు చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ మహేష్, రాష్ట్ర బెస్త కుల డైరెక్టర్ తిరుమల్ ప్రకాష్, మత్స్యకార సంఘం అధ్యక్షుడు సెంథిల్ కుమార్, లయన్స్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ సెల్వం, డైరెక్టర్లు ప్రసాద్, జయరామ నాయుడు, నాయకులు సురేష్, కృష్ణప్ప, మునెప్ప, మునిరత్నం, కృష్ణ, వైద్యులు, పీఈఎస్ వెంకటేష్, రమణ, సిబ్బంది పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కృపాలక్ష్మి

వైసిపి కార్యకర్తకు నివాళి

ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: వైసిపి సీనియర్ నాయకుడు రాష్ట్ర మేధావుల విభాగ కార్యదర్శి రాజన్ మాతృమూర్తి సిలువమ్మ అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. సమాచారం అందుకున్న నియోజకవర్గ ఇన్‌ఛార్జి కృపాలక్ష్మి ఆమె ఇంటికి వెళ్లి నివాళులు అర్పించారు. వారి కుటుంబాన్ని ఓదార్చారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఆమె లేని లోటు పార్టీకి తీరని లోటని అన్నారు.

నేడు గ్రామసభ

ప్రజాశక్తి -గంగాధర నెల్లూరు: తూగుండ్రం పంచాయతీని విభజించేందుకు సోమవారం ఉదయం 10.30 గంటలకు గ్రామ ప్రజల అభిప్రాయ సేకరణ సమావేశం నిర్వహిస్తామని తూగుండ్రం పంచాయతీ సెక్రెటరీ శిరీష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

అధికారుల స్పందన

- రసూల్ నగర్‌లో మురుగు నీరు తొలగింపు
- 'ప్రజాశక్తి' వార్తకు కదిలిన అధికారులు

అధికారుల చొరవతో మురుగు నీటిని తొలగిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి- యాదమరి: 'రసూల్ నగర్‌లో కానరాని స్వచ్ఛ ఆంధ్ర' అనే శీర్షికతో ఆదివారం ప్రజాశక్తి దినపత్రికలో ప్రచురితమైన వార్తకు మండల అభివృద్ధి అధికారి పెంచల వీరేంద్ర వెంటనే స్పందించారు. గ్రామాన్ని సందర్శించి గ్రామంలో పారిశుధ్య పరిరక్షణకు చర్యలు చేపట్టారు. 12 కమ్మపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ కోటీశ్వర , పంచాయతీ కార్యదర్శి శశికుమార్ ఆధ్వర్యంలో రసూల్ నగర్ గ్రామంలో సిమెంటు రోడ్డుపై నిలువ వున్న మురికి నీటిని కాలువ తీయించి రోడ్డుపై మురుగు నీరు లేకుండా కార్మికులతో శుభ్రం చేయించారు. రసూల్ నగర్ వీధి మధ్యలో నుండి వస్తున్న మురుగు నీటిని వీధుల్లో రాకుం డా పక్కకు వెళ్లేలా కాలువలు తీయించి మురుగురు వెలు పలకు వెళ్లే విధంగా చేశారు. గ్రామంలోని తాగునీటి కుళాయిల వద్ద ఉండడాన్ని గుర్తించి కుళాయిల వద్ద బ్లీచింగ్ పౌడర్‌తో శుభ్రపరిచారు. రసూల్ నగర్ వీధుల్లో నీరు నిల్వ ఉండకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లి వీధుల్లో క్లోరినేషన్ పంచాయతీ అధికారులు క్లోరినేషన్ చేయించారు. డిప్యూటీ ఎంపీడీవో రామచంద్ర రామారావు, 12 కమ్మపల్లి పంచాయతీ కార్యదర్శి శశి కుమార్, రసూల్ నగర్ ముస్లిం వాడ గ్రామంలోని ప్రజలకు వీధుల్లో మురుగునీరు చెత్తాచెదారాలు వేయకుండా ఆ చెత్తను తీసుకెళ్లి డంపింగ్ యార్డ్‌లో వేయాలని గ్రామ పరిసర ఉంచుకోవాలని రసూల్ నగర్ గ్రామస్తులకు పారిశుధ్యంపై అవగాహన కల్పిం చారు. గ్రామంలో అధికారులు స్పందించి పారిశుధ్య చర్యలు చేపట్టడంతో గ్రామస్తులు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

షూటింగ్ బాల్ జట్ల ఎంపిక

పజాశక్తి- రామకుప్పం: రామకుప్పం మండలంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఆదివారం చిత్తూరు జిల్లా సీనియర్స్ బాలురు, బాలికల షూటింగ్ బాల్ జట్లను ఎంపిక చేశారు. ఇందులో చిత్తూరు జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ చైర్మన్ మహేష్, ప్రెసిడెంట్ పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లా షూటింగ్ బాల్ జట్ల ఎంపిక చేశారు. ఎంపికైన విద్యార్థులు ఈ నెల 25,26వ తేదీలలో ప్రకాశం జిల్లా కారేడు జడ్పీ హైస్కూల్లో జరుగుతున్న రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో పాల్గొంటారని చిత్తూరు జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ వేణుగోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ జబీర్, స్వాతి, షూటింగ్ బాల్ మెంబర్స్ వేణు గోపాల్ , సబితా, సంధ్య , రెడ్డి రామ్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హెల్మెట్ తప్పనిసరి: ఎస్ఐ

ఎస్ఐ నవీన్‌బాబును సన్మానిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి -వెదురుకుప్పం: ద్విచక్రవాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి అని వెదురుకుప్పం ఎస్ఐ నవీన్‌బాబు పేర్కొన్నారు. మండలంలో డాక్టర్ వైఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి ఆదివారం నిర్వహించిన ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపులో భాగంగా పెరుమాళ్ళపల్లి లో వాహనదారుల బాధ్యతలు- వాహనం నడిపేటప్పుడు అనుసరించాల్సిన నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వెదురుకుప్పం ఎస్ఐ నవీన్ బాబు మాట్లాడుతూ ప్రయాణ సమ యంలో పాటిం చాల్సిన రోడ్డు భద్రతా నియమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి బండి శశి ఆనంద రెడ్డి, ఉప సర్పంచి రామకృష్ణారెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సి మంగళ గౌరీ, ఎన్ఎస్ఎస్ కమిటీ మెంబర్స్ డాక్టర్ డీ లావణ్య కుమారి, డాక్టర్ వి నాగేశ్వరరావు పాల్గొనారు.

శరణార్థులకు సీనియర్ సిటిజన్ షిప్ వుందో లేదో తేల్చాలి

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుణ్యమూర్తి

మాట్లాడుతున్న దళిత సంఘం నాయకులు

ప్రజాశక్తి -పలమనేరు (గంగవరం): గంగవరం మండలంలో ఉన్న శ్రీలంక శరణార్థులకు భారత్ సీనియర్ సిటిజన్ షిప్ ఉందో లేదో ప్రభుత్వ అధికారులు స్పందించి నిగ్గు తేల్చాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు, హైకోర్టు న్యాయ వాది, చింతమాకుల పుణ్య మూర్తి డిమాండ్ చేశారు. పది రోజుల నుండి గంగవరం మండలం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ భవన స్థలం వివాద విషయంపై సోషల్ మీడియాలో తెలుసుకున్న వెంటనే ఆయన ఆదివారం మండలంలోని అంబేద్కర్ భవనం వద్దకు స్థానిక నాయకులతో చేరుకొని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1983-84 సంవత్సరంలో శ్రీలంకలో సివిల్ వార్ చోటుచేసుకున్న సమయంలో అక్కడి నుండి కొంత మంది భారతదేశానికి శరణార్థులుగా వచ్చారని అప్పట్లో భారత ప్రధానిగా ఉన్న ఇందిరా గాంధీ శరణార్థులను కాపాడాలనే ఉద్దేశంతో ఇంటి స్థలాలు, ఉపాధి కల్పన మౌలిక వసతు లను కల్పించారని అందులో భాగమే గంగవరం మండల పరిధిలో కొంతమందికి రక్షణ కల్పించారని గుర్తు చేశారు. ఇక్కడ ఉన్న శరణార్థులు ప్రస్తుతం శ్రీలంకలో వివాహం చేసుకొని ఇక్కడ నివాసముంటున్నారని కొత్తగా చొరబడు తున్న వారు వీసాలు తీసుకున్నారో లేదో ఇంటలిజెన్సీ వారికి తెలియక పోవడం ఆశ్చ ర్యం కలిగిస్తోం దన్నా రు. ఇక్కడ అసాంఘిక కార్యకలా పాలకు పాల్పడి శ్రీలంకకు పారిపోతే దానికి ఎవరు బాధ్యత వహిస్తారు? అని నిల దీశారు. శరణార్థులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన స్థలాన్ని బహిరంగంగా ఆక్రమిస్తుంటే ఇప్పటివరకు అధికారులు చర్యలు తీసుకోకపోవడం ఏమిటని విమర్శిం చారు. అంబేద్కర్ భవనానికి సంబం ధించిన రికార్డులు తమ వద్ద లేవని రెవెన్యూ, డెవలప్మెంట్, పంచాయతీ రాజ్ అధికారులు చేతులు దులుపుకోవడం చూస్తుంటే దళితుల విషయంలో అధికా రులకు ఎలాంటి సదాభిప్రాయం వుందో అర్థమవుతుందన్నారు. ఈ విషయం పై సంబంధిత అధికారులు స్పందించి అంబేద్కర్ భవన నిర్మాణ స్థలాన్ని సర్వే చేసి హద్దులు చూపించాలని, దౌర్జన్యానికి దిగుతున్న శరణార్థులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట ప్రహల్లాద, డివి మునిరత్నం, ఆర్ రెడ్డప్ప, ఎం శ్రీనివాసులు, టిరవి. ఓబుల రాజు, రెడ్డి ప్రసాద్, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

వైసిపి న్యాయ విభాగ కమిటీలో ఆరుగురు..

పుంగనూరుకు అధిక ప్రాధాన్యత

ప్రజాశక్తి -పుంగనూరు: చిత్తూరు జిల్లా న్యాయ విభాగ కమిటీ ఉమ్మడి జిల్లాలో 33 మంది న్యాయ వాదులను నియమిస్తూ కేంద్ర కార్యాలయం నుండి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉత్తర్వులు ఇచ్చారు. మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రాతినిధ్యం వహించే పుంగనూరు నియోజకవర్గంలో అధిక ప్రాధాన్యత నిచ్చారు. పుంగనూరు న్యాయవాదులలో జిల్లా ఉపాధ్యక్షుడిగా సి మల్లికార్జున రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా యంఎస్ హరినాథ్ రెడ్డి, కార్యదర్శులుగా పిఎన్ఎస్ ప్రకాష్, కే అంజిబాబు, ఈసీ మెంబర్లుగా కేవీ ఆనంద్ కుమార్, యంఆర్‌రాఘవేంద్రలను నియమిస్తూ ఉత్తర్వులను ఇచ్చారు. చిత్తూరు జిల్లా న్యాయవిభాగ కమిటీలో జిల్లా అధ్యక్షులుగా జి సూర్య ప్రతాప్, ఉపాధ్యక్షులుగా ముగ్గురు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏడుగురు, కార్యదర్శులుగా పదిమంది, ఈసీ మెంబర్లుగా 12 మందిని కమిటీలో నియమించారు. న్యాయవిభాగ కమిటీ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటూ ఎలాంటి సమస్య వచ్చిన న్యాయవాదులు సంప్రదించి పరిష్కరించుకోవచ్చని తెలిపారు.

క్రైం న్యూస్

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ హోంగార్డు మునేగౌడ

రోడ్డు ప్రమాదంలో హోంగార్డుకు తీవ్ర గాయాలు

- పరిస్థితి విషమం - బెంగళూరు ఆస్పత్రికి తరలింపు..

ప్రజాశక్తి -వి కోట : వికోట పట్టణం సాయిగార్డెన్‌లో నివసిస్తున్న హోంగార్డు మునే గౌడ ఆదివారం ఉదయం రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర గాయాలతో బెంగళూరు ఆస్పత్రిలో చికిత్స పొందు తున్నాడు. పెద్దపంజాణి పోలీస్ స్టేషన్ హోమ్ గార్డ్‌గా పని చేస్తున్న అతను పలమనేరులో కార్డెన్ సెర్చ్‌లో పాల్గొనేందుకు ఆదివారం ఉదయం 4.20 గంటలకు ఇంటి నుంచి బయలుదేరి ఎగువ బస్టాండ్ లోని వైఎస్ఆర్ సర్కిల్ వద్ద నిలుచుని ఉండగా గుర్తు తెలియని వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో అతని తలకు బలమైన గాయాలు కావడంతో అతను అపస్మారక స్థితికి చేరు కున్నాడు. 108 సాయంతో కుటుంబ సభ్యులు అతడిని కుప్పం పిఈఎస్ వైద్య కళాశాల ఆస్పత్రికి తరలించారు. అతని పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం కుటుంబ సభ్యులు బెంగళూరు మణిపాల్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అతని పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. తెల్లవారు జామున మంచు ఎక్కువగా ఉండటంతో వైఎస్ఆర్ సర్కిల్ పక్కనే నిల్చున్న అతడిని గుర్తు తెలియని వాహనం ఢీకొంది. ప్రమాదం ఎలా జరిగిందన్న విషయం తెలుసుకునేందుకు పోలీసులు వైఎస్ఆర్ సర్కిల్‌లోని సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలిస్తున్నారు. ఈమేరకు సిఐ సోమశేఖర్ రెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీ

వ్యక్తి మృతి

ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం : గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు..ఎస్ఆర్ పురం మండలం లోని చిత్తూరు పుత్తూరు జాతీయ రహదారి గంగమ్మ గుడి కనికాపురం వద్ద నల్లాపల్లి గ్రామానికి చెందిన గోవింద రెడ్డి కుమారుడు చిరంజీవి (38) బైక్‌పై వెళుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న పోలీసు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ సుమ తెలిపారు.

అక్రమ మద్యం స్వాధీనం

- ఇద్దరు అరెస్ట్

ప్రజాశక్తి - రొంపిచర్ల: మద్యం అక్రమంగా విక్రయిస్తున్న ఇద్దరిని పట్టుకున్నట్లు ఎస్ఐ మధుసూదన్ తెలిపారు. రొంపిచర్ల మండలం జాండ్ల వారిపల్లి పంచాయతీ మల్లెల కస్పాకు చెందిన పి కరీం (38), ఎస్ బారేషా (32) అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారని అందిన రహస్య సమాచారం మేరకు రొంపిచర్ల ఎస్ఐ కె మధుసూదన్, పోలీస్ సిబ్బంది ఆదివారం సాయంత్రం దాడి చేసి, వారి వద్ద ఉన్న 13 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మద్యం విలువ 1,793 రూపాయలు విలువ ఉంటుందని, నిందితులను అరెస్టు చేశామని, కేసు నమోదు చేసి వారిని కోర్టుకు హాజరు పరుస్తామని ఎస్ఐ మధుసూదన్ తెలిపారు.

వైసిపి బీసీ సెల్ మండల అధ్యక్షుడిగా మంజునాథ్

ప్రజాశక్తి -శాంతిపురం: వైసిపి రీజనల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్ రెడ్డి ఆదేశాలతో కుప్పం వైసిపి ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ కెఆర్‌జె భరత్ ఆశీస్సులతో మండలానికి చెందిన చెంగుబల్ల పంచాయతీ శెట్టిబల్ల కు చెందిన సిఎస్ మంజునాథ్‌ను శాంతిపురం మండల బీసీ సెల్ అధ్యక్షుడిగా నియమిం చారు. ఈ సందర్భంగా మంజునాథ్ మాట్లాడుతూ బీసీల అభివృద్ధితోపాటు పార్టీని పటిష్టం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో ఈ పదవిని ఇచ్చిన వైయస్ జగన్మోహన్ రెడ్డికి, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి, జిల్లా పార్టీ అధ్యక్షుడు భూమన కరుణాకర్ రెడ్డికి, కుప్పం బాధ్యులు ఎమ్మెల్సీ కెఆర్ జె భరత్‌కి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన మంజునాథను పలువురు మండల నాయకులు, పార్టీ బీసీ నాయకులు అభినందించారు.

వెల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఎన్నిక

ప్రజాశక్తి -విజయపురం (నగరి) : నగరిలో పనిచేస్తున్న వెల్డింగ్ కార్మికుల సమావేశం సీపీఐ కార్యాలయంలో వెల్డింగ్ వర్కర్స్ నాయకులు దాము అధ్యక్షతన ఆదివారం సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నుకున్నారు. యూనియన్ అధ్యక్షులుగా వినోద్, కార్యదర్శిగా సురేష్, కోశాధికారిగా విజయ్, ఉపాధ్యక్షులుగా మస్తాన్, అరుణగిరి, రాజా, సహాయ కార్యదర్శులుగా ధనపాల్ యూసఫ్, కమిటీ సభ్యులుగా దాము, ఆనంద్, క్రాంతి, రాఘవ నియమితులయ్యారు.

కొండచిలువ కలకలం!



ప్రజాశక్తి -కార్వేటినగరం: మేజర్ పంచాయతీ కార్వేటి నగరం సమీపంలోని పచ్చికా పల్ల మార్గంలో ఉన్న జగనన్న కాలనీలో ఆధివారం రాత్రి కలకలం రేపింది. జగనన్న కాలనీలో వీధి దీపాలు లేక పోవడంతో చీకటిలో ఇంటి ఆవరణానికి భారీ కొండ చిలువ రావడంతో గుర్తించిన ఇంటి యజమాని కేకలు వేయడంతో స్థానికులు అక్కడికి చేరుకు కొండచిలువను కర్రలతో కొట్టి చంపేయడంతో ఊపిరి పీల్చుకున్నారు. గత వారం రోజులుగా కోళ్ళు కనిపించడం లేదని, దొంగలు తీసుకెళ్లి ఉంటారని అనుకున్నా స్థానికులు తీరా ఇది కొండచిలువ పనేనని భయ భ్రాంతులకు గురయ్యారు. జగనన్న కాలనీలో వీధి దీపాలు లేదని గత మూడు నెలల క్రితం కాలనీ సందర్శనకు వచ్చిన కలెక్టరుకు విన్నవించామన్నారు. వెంటనే స్పందించి కాలనీలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు.

పల్స్ పోలియో విజయవంతం



పోలియో చుక్కలు వేస్తున్న అధికారి

ప్రజాశక్తి -ఎస్ఆర్ పురం : మండలంలోని ఆరిమాకులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వైద్యాధికారి డాక్టర్ బాలాజీ చరణ్ ఆధ్వర్యంలో జిల్లా వైద్యాధికారి హనుమంతరావు, తహశీల్దార్ లోకనాథ పిళ్లై చిన్నారులకు పోలియో డ్రాప్స్ వేసి ప్రారంభించారు . ఈ సందర్భంగా వైద్యాధికారి బాలాజీ చరణ్ మాట్లాడుతూ పల్స్ పోలియో 18 కేంద్రాల్లో 2,630 మంది చిన్నారులకు 97 శాతం పోలియో చుక్కలు వేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అరిమాకులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా జగన్‌మోహన్ రెడ్డి జన్మదినం

పలమనేరు రూరల్ (గంగవరం): గంగవరం వైసిపి కార్యాలయంలో జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా భారీ కేకు కట్ చేసి భారీ కటౌట్లతో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కన్వీనర్ భాస్కర్ రెడ్డి, వైస్ సర్పంచ్ మంజునాథ్ రెడ్డి, ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నగరిలో

విజయపురం (నగరి): నగరి పట్టణంలో మాజీ మంత్రి ఆర్కే రోజా జగన్ జన్మదిన వేడుకలు నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్‌రెడ్డి హాజరయ్యారు. 1500 మందికి అన్నదానం చేశారు. ఏరియా ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్డు, బిస్కట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా క్రియాశీలక కార్యదర్శి లీలారామ్, పరిశీలకులు రాహుల్‌రాజారెడ్డి, మున్సిపల్ చైర్మన్లు పీజీ నీలమేఘం, హరి, ఎంపీపీలు భార్గవి పాల్గొన్నారు.

గంగాధర నెల్లూరు: గంగాధర నెల్లూరు మండల కేంద్రంలో వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినాన్ని ఆ పార్టీ మండల అధ్యక్షులు వెంకటరెడ్డి , ఎంపీపీ అనిత ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కృపాలక్ష్మి , సీనియర్ వైసీపీ నాయకుడు చిన్నమ్మరెడ్డి, వైస్ ఎంపీపీ హరి బాబు, సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఏకాంబరం పాల్గొన్నారు.

కార్వేటినగరం: మండల కేంద్రంలోని గాండ్లమిట్ట కూడలిలో ఎంపీపీ లతబాలాజీ, మండల కన్వీనర్ శేఖర్రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ ఆధ్వర్యంలో కార్యకర్తల మధ్య జగన్‌మోహన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృపాలక్ష్మి, ఆ పార్టీ మండల అధ్యక్షులు శేఖర్‌రాజు రాష్ట్ర రైతు విభాగం సంయుక్త కార్యదర్శి చందురాజు, తదితరులు పాల్గొన్నారు.

శాంతిపురం : వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. వైయస్సార్ విగ్రహానికి పూజలు చేసి అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కోదండ రెడ్డి, ఆ పార్టీ మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి, తదితరులు పాల్గొన్నారు.

తవణంపల్లి: వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు మండలంలోని అన్ని గ్రామాల్లో వైసీపీ యూత్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ హరిరెడ్డి హాజరయ్యారు. భారీ కేక్ కట్ చేసి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాల్లో కిషోర్ రెడ్డి , వైసిపి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు

రొంపిచర్ల: మండలంలోని బొమ్మయ్య గారి పల్లిలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: వైయస్ జగన్‌మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఆ పార్టీ మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. 53 కేజీల భారీ కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పూతలపట్టు నియోజకవర్గ ఇన్‌చార్జ్ సునీల్ కుమార్, మాజీ ఎమ్మెల్యే లలిత కుమారి, జడ్పీ మాజీ చైర్మన్ కుమార్ రాజా పాల్గొన్నారు.

పెద్దపంజాణి: వైసిపి మండల అధ్యక్షులు బాగా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా నాయకులు తమ్మిరెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సహేబ్, నాగ శంకర్ రెడ్డి, స్థానిక పంచాయతీ సర్పంచ్ అఖిల జాఫర్ పాల్గొన్నారు.

పుంగనూరు: స్థానిక ప్రైవేటు బస్టాండ్ లో వైయస్సార్ విగ్రహం వద్ద భారీ కేకు ఏర్పాటు చేసి కట్ చేసి అభిమానులకు పంచిపెట్టి ఆదివారం పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. అన్నదానం చేశారు. మాజీ ఎంపీ రెడ్డప్ప, మున్సిపల్ చైర్మన్ అలీమ్ బాష, కొండవీటి నాగభూషణం, పక్రుద్దీన్ షరీఫ్, అమ్ము, కౌన్సిలర్లు, వైసీపీ పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యాదమరి: వైసిపి అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు జెడ్పీ వైస్ చైర్మన్, మండల అధ్యక్షులు ధనుం జయ రెడ్డి ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహిం చారు. కేకు కట్‌చేసి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సురేష్ బాబు, జిల్లా పంచాయతీ రాజ్ అధ్యక్షులు కొనాపల్లె మనోహర్, వైస్ ఎంపీపీలు రవీంద్ర బాబు, హరణారాయణ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మాధిరెడ్డి పల్లి మనోహర్ రెడ్డి, నరేష్ ముదలి, సర్పంచ్ లు కబీర్ భాష, జెకె రవి, పయని, డ్యానియల్, కోటి మండది , బాలరెడ్డి, మురళీ, రమేష్, యువత నాయకులు కార్తీక్ రెడి పాల్గొన్నారు.

యాదమరిలో

చౌడేపల్లి: వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు మండలంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మండల వైసీపీ అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి, వైసిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జడ్పిటిసి దామోదర్ రాజు, ఎంపీపీ గాజుల రామ్మూర్తి, మాజీ ఎంపీపీ కూరపర్తి అంజిబాబు, తదితరులు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి: మొగసాల కుటుంబీకులు మండల కేంద్రంలో కేకును కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. విందు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు, రాష్ట్ర వైసిపి కార్యదర్శి మెగసాల కృష్ణమూర్తి, మండల ఎంపీపీ మొగసాల రెడ్డప్ప, పంచాయతీ సర్పం చులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లిలో

పలమనేరు: మాజీ సీఎం జగన్ జన్మదిన వేడుకలు మాజీ ఎమ్మెల్యే వెంకట గౌడ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

వి కోట : వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసులు, ఎంపీపీ యువరాజ్, వైస్ ఎంపీపీ తమీంఖాన్, తదితరుల ఉపాల్గొన్నారు.

పూతలపట్టు: వైసిపి రాష్ట్ర మేధావుల ఫోరం కార్యదర్శి జగదీశ్వర్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున హాజర య్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు సిద్ధారెడ్డి, యతీష్, షణ్ముగం, నాగరాజా, సర్పంచులు ఎమ్మెస్ మనీ, మాసిలమని, బాలాజీ, కో ఆప్షన్ నెంబర్ ఖాదరవల్లి పాల్గొన్నారు.

ఎస్ఆర్ పురం : మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీ 49 కొత్తపల్లి మిట్ట వాణిజ్య కూడలిలో వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. స్థానిక మాజీ సర్పంచ్ విజయబాబు, సుధాకర్ రెడ్డి , కోటిరెడ్డి బాబు , రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు దొరస్వామి , చంద్రశేఖర్ రెడ్డి యుగంధర్ పాల్గొన్నారు.